ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
సోమవారం | 22 డిసెంబరు , 2025 | పేజీలు : 06

## గ్రామాభివృద్ధికి చుక్కాని లాంటివారు సర్పంచ్

### పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించాలి ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి



**ప్రజాపక్షం/మర్రిగూడ :** మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా మొదటి విడత మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన నూతన సర్పంచులు,వార్డ్ మెంబర్లను శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సన్మానించారు. మర్రిగూడ మండలాల నూతన సర్పంచులు, శా లువాలు కప్పి సన్మానించి అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచి పదవి అనేది గ్రామానికి చుక్కాని లాంటిదని తన పర బేధాలు లేకుండా ప్రతి ఒక్కరిని కలుపు కుంటూ గ్రామ అభివృద్ధికి గెలిచిన సర్పంచులు వార్డ్ మెంబర్లు తోడ్పడాలని సూచించారు.



అంతర్జాతీయ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్ ఆదివారం పర్యాటకులతో కళకళలాడింది. ఆదివారం సెలవు రోజు కావడంతో విద్యార్థులు, కుటుంబ సభ్యులు, పర్యాటకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

వివరాలు మెయిన్‌లో

## నేటి రాజకీయాలు డబ్బుమయంగా మారాయ్

### మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

### సంక్షేమ పథకాలు ప్రజలకు అందించే బాధ్యత సర్పంచ్‌లదే

**ప్రజాపక్షం/కోదాడ:** ప్రజలు గతంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేసిన వారికి ఓట్లు వేసి గెలిపించే వారు కాని ప్రస్తుత సమాజంలో రాజకీయాలు పూర్తిగా డబ్బుమయంగా మారాయని ఇలాంటి రాజకీయాలను ఎవ్వరు ప్రోత్సహించొవద్దని రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ, పౌరసరఫరాల శాఖ మాత్యులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం కోదాడ పట్టణ దేగ బాబు ఫంక్షన్ హాల్ నందు కోదాడ నియోజవర్గ స్థాయిలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు ప్రజాసంక్షేం కోసం ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అర్హులైన వారందరికి అందించే బాధ్యత నూతన సర్పంచ్‌లదేనాని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం కోదాడ పట్టణ దేగబాబు ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన నియోజవర్గంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌ల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డితో కలసి ఆయన పాల్గొని మాట్లాడారు. నూతన సర్పంచ్‌లను ప్రోత్రహించేందుకు ప్రతి గ్రామానికి 25 నుండి 30 ఇదిరమ్మ ఇల్లుల మంజూరుకు అర్హల జాబితాను తయారుచేయాలని సూచించారు. ఎన్నికలలో కష్టపడి పార్టీ విజయానికి పాటుపడిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. గెలిచిన వారికి అభినందిస్తున ఓడిన వారికి పార్టీ అండగా నిలుస్తుందని భోరోసా ఇచ్చారు. అనంతరం నూతన సర్పంచ్‌లను ఎమ్మెల్యేతో కలసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథలయ చైర్మన్ వంగవీటి రామారావు, పిసిసి డెలిగెట్ లక్ష్మి నారాయణరెడ్డి పాల్గొన్నారు.



## స్వర్ణగిరి క్షేత్రంలో కురుమల ఆత్మీయ సంగమం

### ముఖ్య అతిథిగా విచ్చేసిన హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

**ప్రజాపక్షం/భువనగిరి :** భువనగిరిలోని ప్రసిద్ధ పుణ్య క్షేత్రం స్వర్ణగిరి ఆలయ ప్రాంగణం కురుమల జనసందోహంతో పోటెత్తింది. తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం 45వ దసరాదీపావళి సమ్మేళనం అత్యంత వైభవంగా నిర్వహించారు. కురుమల ఐక్యతను చాటేలా జరిగిన ఈ కార్యక్రమంలో రాజకీయ, సామాజిక రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, రాష్ట్ర కురుమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బీర్ల అయిలయ్యలు మాట్లాడుతూ కురుమలు విద్యా, రాజకీయ రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఇటీవల గ్రూప్1, గ్రూప్2 మరియు ఇతర ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైన కురుమ యువతీ యువకులను వారు ఘనంగా సన్మానించారు. అనంతరం, ఆలేరు నియోజకవర్గ పరిధిలో నూతనంగా ఎన్నికైన కురుమ కుల సర్పంచులను సత్కరించారు. సమ్మేళనంలో భాగంగా నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. కుల బాంధవుల మధ్య అనురాగం, ఐక్యత పెంచేందుకు ఇలాంటి సమ్మేళనాలు దోహదపడతాయని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం ప్రెసిడెంట్ క్యామ మల్లేష్, ట్రస్ట్ బోర్డు మెంబర్ ఎగ్గే మల్లేష్ పాల్గొన్నారు.





## వాలీబాల్స్ బహుకరణ....

**ప్రజాపక్షం/కోదాడ:** మండల పరిధి రామలక్ష్మి పురం గ్రామానికి చెందిన కొప్పుల సుజిత్‌రెడ్డి కోదాడ వాలీ బాల్ క్రీడాకారులకు ఆదివారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో రెండు వేలరుపాయల విలువ గల రెండు బాల్స్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో మైహోం ఏస్టేట్‌మేనేజర్ చెరుకు అశోక్, శ్రీనివాస నాయుడు, పి.డి గుండ్లపల్లి రవి, మాజీ జాతీయ వాలీబాల్ క్రీడాకారులు పంది కల్యాణ్, చిలుముల వెంకటేష్, ఎస్‌కె బషీర్, ఎస్‌కె నజీర్, తురక సాయిరాజ్, శ్యాం, సతీష్, భాస్కర్, హితీష్, సాయి, క్రీడాకారులు పాల్గొన్నారు.

## మాలధారులకు అన్నదానం



**ప్రజాపక్షం/కోదాడ:** పట్టణ పరిధి హుజూర్‌నగర్ రోడ్డులో గాలి రమేష్‌నాయుడు జ్ఞాపకార్థం సోదరుడు గాలి శ్రీనివాస్‌నాయుడు మాలధారులకు నిర్వహిస్తున్న నిత్యన్నదానాన్ని ఆదివారం పట్టణానికి చెందిన జూలూరు శివానంద్ ధర్మపత్ని అనిల, కుమార్తెలు అనన్య, అనగాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలో వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జూలూరు చిన బసవయ్య, ధర్మపత్ని సక్కుబాయమ్మ, సీతరాంసింగ్, న్యాయవాది కామిశెట్టి వెంకటేశ్వర్లు, ధర్మపత్ని విజయనిర్మల, బుజ్జయ్య, గురుస్వాములు, మాలధారులు పాల్గొన్నారు.

## ఉత్తమ పురస్కారం



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** రాష్ట్రస్థాయిలో ప్రభుత్వ/ప్రైవేట్ పాఠశాలల్లో ప్రిన్సిపాల్స్, ప్రధానోపాధ్యాయుల సమాఖ్య హైద్రాబాద్ లోని జుబ్లిహిల్స్ డిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటిలో ఆడిటోరియంలో ఉత్తమ పురష్కారంకు గానూ డాక్టర్ చారుగండ్ల రాజశేఖర్ ఆదివారం అందుకున్నారు. రాష్ట్రస్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో మానసిక వికాసం కోసం కృషి చేసి, సమాజ సేవలో రక్తదానం, పర్యావరణ పరిరక్షణ, జీవన నైపుణ్యాలను పెంచుతూ సేవ గుర్తింపు నిచ్చిందని అన్నారు. గరిడేపల్లి మండలం రంగాపురం ఉపాధ్యాయుడు చారుగండ్ల రాజశేఖర్‌కు రాష్ట్ర ఉత్తమ పురష్కారం అందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యుడు నవీన్‌యాదవ్, యాదగిరిరెడ్డి, రవీందర్, జ్యోత్స, దేవి, ఉమాదేవి పాల్గొన్నారు.

## ఉపసంహరించుకోవాలి

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** ఉపాధి హామీ చట్టాన్ని సవరిస్తూ కేంద్రం తీసుకవచ్చిన ఉపాధి బిల్లును ఉపసంహరించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు. ఆదివారం వ్యవసాయ కూలీలతో కలిసి సిపిఎం మండల కార్యదర్శి ఎస్‌కె యాకుబ్ మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతికి ప్రవేశపెట్టిన జాతీయ గ్రామీణ ఉపాధి చట్టం పేదలకు నష్టం జరుగుతుందని యాకూబ్ అన్నారు.

## సాంస్కృతిక చైతన్యం, సామాజిక విలువలతో కొనసాగుదాం




**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** సాంస్కృతిక చైతన్యం, సామాజిక విలువలతో సామాజాభివృద్ధికి కృషి చేయాలని ఇస్కాప్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, హైకోర్టు న్యాయవాది కడారు ప్రభాకర్‌రావు అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్ పట్టణంలోని టౌన్ హాల్‌లో ఇస్కాఫ్ జిల్లా కమిటి సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. భిన్నమైన సంస్కృతులను ఐక్యం చేస్తూ అభివృద్ధి కోసం కదలాలని పిలుపునిచ్చారు. మేధావులు కళాకారులు విద్య సామాజిక అభివృద్ధిలో భాగస్వాములుగా మారాలని కోరారు. ఈసందర్భంగా జిల్లా ఇస్కాప్ నూతన కమిటిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఇస్కాప్ జిల్లా అధ్యక్షుడిగా కాంచనపల్లి రాజేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా దొంతగాని సత్యనారాయణతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ పివి దుర్గప్రసాద్, ధర్మూరి వెంకటేశ్వర్లు, జక్కుల వెంకటేశ్వర్లు, హైకోర్టు న్యాయవాది శ్రీనివాసరావు, రిటైర్డ్ ప్రొఫెసర్ అంజయ్య, దేవిశెట్టి పద్మ, జగన్‌మోహన్‌రెడ్డి, గోపనబోయిన వెంకటేశ్వర్లు, గొట్టెముక్కుల రాములు, చంద్రమౌళి, జగన్ నాయక్, ధర్మయ్య, నర్సింహరావు పాల్గొన్నారు.

## ఎర్రజెండా ముద్దుబిడ్డ కామ్రేడ్ నూకల రంగారెడ్డి



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** ఎర్రజెండా ముద్దుబిడ్డ కామ్రెడ్ నూకల రంగారెడ్డి అని ఆయన మృతి చాల బాధకరమని బిసి హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దూళిపాళ ధనుంజయ నాయుడు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం గరిడేపల్లిలోని సిపిఐ నాయకుడు రంగారెడ్డి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘం పోరాటాల్లోనూ ముందుండి పోరాడే వ్యక్తి అని, ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం కోసం అలుపెరగని పోరాటం చేశారని, ముఖ్యంగా దొడ్డ నర్స య్య, దొడ్డా నారాయణరావు , పాల్వాయి రాంకోటేశ్వరరావుల నాయకత్వంలో హుజూర్‌నగర్ పాత తాలుకలో నిర్వహించిన అన్ని ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్నారని గుర్తు చేశారు. దేశంలో పెట్రోగిపోతు న్న మతోన్మాదుల నుంచి దేశాన్ని కాపాడటం ఆయనిక్చే ఘన నివాళి అని అన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ నాయకులు త్రిపురంసుధాకర్‌రెడ్డి, ఎడవెల్లి అంజన్‌రెడ్డి, బిసి హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్ పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షల నడుమ వ్యవధిని తగ్గించాలి




**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** పదవ తరగతి వార్షిక పరీక్షల మధ్య వ్యవధిని తగ్గించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యామా రమేష్, జూలకంటి వెంకట్‌రెడ్డిలు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖ విడుదల చేసిన పరీక్షల టైం ్థం ప్రకారం ప్రతి రెండు సబ్జెక్టుల పరీక్షలకు నడుమ నాలుగు నుండి ఆరు రోజుల వ్యవధి ఉంటుందన్నారు. ఫలితంగా పరీక్షలు పూర్తి కావడానికి నెల రోజుల సమయం పడుతుందని, విద్యార్థులు నెలరోజుల పాటు పరీక్షల వాతావరణంలో ఉండడం వల్ల వారిపై ఒత్తిడి పెరిగి ఆందోళనకు గురయ్యే ఆస్కారం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దీని ప్రభావం విద్యార్థులు పరీక్షలు వ్రాయడంపై పడుతుందని చెప్పారు. వారి శారీరక, మానసిక స్థాయిని దృష్టిలో ఉంచుకొని ప్రతి రెండు పరీక్షలకు నడుమ వ్యవధిని రెండు రోజులకు కుదించి, వారికి పరీక్షల ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగించాలని కోరారు. అదేవిధంగా 2003 డిఎస్‌సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపజేయాలని, ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న ఐదు డిఏ లలో కనీసం రెండింటినైనా నూతన సంవత్సరం సందర్భంగా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## సెమీ క్రిస్మస్ వేడుకలు

**ప్రజాపక్షం/అర్వపల్లి :** మెసయ్య ప్రార్థన మందిరంలో అర్వపల్లి మండల పాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో మండల ఫెలోషిప్ అధ్యక్షులు సి దామోదర్‌పాల్ సహకారంతో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడకలు ఆదివారం నిర్వహించారు. పాస్టర్ కాలేబ్ శ్రీనివాస్ క్రిస్మస్ సందేశం అందించారు. ఈ వేడుకల్లో నియోజక వర్గ గౌరవ అధ్యక్షులు, సూర్యాపేట జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ చీఫ్ కోఆర్డినేటర్ పాస్టర్ కేలోతు చంద్రశేఖర్, నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి పాస్టర్ జి జాషువా, కోట యాకోబు, రాంబాబు, దానియేలు, జీవరత్నం, బాలస్వామి, వరప్రసాద్, అబ్రహం, డేవిడ్, రాంబాబు, యేసురత్నం పాల్గొన్నారు.





## రామానుజన్ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/కోదాడ:** పట్టణ విజన్ కళాశాలలో ఆదివారం రామానుజన్ 139వ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మ్యాథ్స్ సైదయ్య మాట్లాడుతూ లెక్కలు తెలిస్తే జీవితం ఓలెక్క అన్న రామనుజన్ సూక్తిని గుర్తు చేశారు. రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లర్పించారు. గణితం భోదించు అధ్యాపకులను ఘ నంగా సన్మానించారు. వైస్ ప్రిన్సిపాల్ అంజ ద్, డైరెక్టర్లు షరీఫ్, అశోక్,సైదిరెడ్డి, సాదిక్‌అలీ, సీతారాం, శ్రీనివాసరావు, విద్యార్థులు పాల్గొన్నారు.



## గ్రంథాలయ పాఠకులకు సన్మానం

**ప్రజాపక్షం/మునగాల:** మునగాలలోని శాఖ గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న పాఠకులు ఉద్యోగాలు సాధించిన సందర్భంగా ఆదివారం మునగాలలోని శాఖ గ్రంథాలయంలో ఉద్యోగాలు సాధించిన వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. బేతవోలు గ్రామానికి చెందిన బెల్లంకొండ లక్ష్మి నారాయణ, మూడు రోజుల క్రితం వెలువరించిన గ్రూప్3 ఫలితాలలో సీనియర్ అకౌంటెంట్‌గా ఆర్థికశాఖలో ఉద్యోగం సాధించాడు. మండల పరిధిలోని నారాయణగూడెం గ్రామానికి చెందిన కాకునూరి గోపాల్ రెడ్డి జూనియర్ రిసెర్చ్ ఫెలోషిఫ్‌లో సాధించి యూనివర్శిటిలో పిహెచ్‌డి అడ్మిషన్ సాధించిన సందర్భంగా సన్మానించినట్లు తెలిపారు. ఇన్‌ఛార్జి లైబ్రరియన్ అనంతుల శ్రీను, రిటైర్డ్ గ్రంథాలయ అధికారి లలితాదేవి, పాఠకులు ఉపేందర్, రెడ్డిమళ్ల నాగరాజు, పవన్, షరీఫ్, సాయిరెడ్డి, లింగరాజు, విజయ్ పాల్గొన్నారు.

## ప్రజాసేవ చేయడమే నా బాధ్యత



**ప్రజాపక్షం/మోతె :** ప్రజాసేవ చేయడమే నా బాధ్యతని తుమ్మలపల్లి సర్పంచ్ వాసంశెట్టి అరుణ కిషన్ రావు అన్నారు. ఆదివారం మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో ప్రజాపక్షం ప్రతినిధితో మాట్లాడుతూ గడిచిన సర్పంచ్ ఎన్నికల్లో పోటీచేసి ఓడిపోవడం జరిగిందన్నారు. అయినా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలు నా నుంచి కోరిన ప్రతి పనిని చేయడం జరిగిందని తెలిపారు. గ్రామంలో కోతుల బెడద నుంచి కాపాడాలని, వీధి దీపాలు ఏర్పాటు, మురుగు కాల్వల నిర్మాణం, అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు, వ్యవసాయ భూములకు వెళ్ళే రోడ్లు నిర్మాణం, తుమ్మలపల్లి నుండి కేశవాపురం వరకు రహదారి నిర్మాణం లాంటి అభివృద్ధి పనుల పూర్తికి కృషి చేస్తానని అన్నారు.

## ఘనంగా సన్మానించిన సంకినేని



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** సూర్యాపేట నియోజక వర్గ పరిధిలోని ఆత్మకూర్(ఎస్), సూర్యాపేట, పెన్‌పహాడ్, చివ్వెంల మండలాల్లో గ్రామ పంచాయితీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బలపర్చి గెలుపొందిన సర్పంచులను, ఉపసర్పంచులను, వార్డు సభ్యులను ఆదివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ శాసనసభ్యులు సంకినేని వెంకటేశ్వరరావు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎండి అబీద్, సంద్యాల సైదులు, అల్లుబెల్లి సైదిరెడ్డి, మాధవరపు అనిల్, మధులతోపాటు ఆయా మండలాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## నిరాహార దీక్ష విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/అర్వపల్లి :** పెన్షనర్స్ సమస్యలను పరిష్కరించాలని ఆల్‌పెన్షనర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈనెల 24న కలెక్టరేట్ కార్యాలయంలో జరిగే నిరాహార దీక్షను విజయవంతం చేయాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ జిల్లా అధ్యక్షులు వై వెంకటేశ్వర్లు కోరారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన ఆధ్వర్యంలో సభ్య త్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2024 రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బిల్లులను విడుదల చేయకుండా ప్రభుత్వం జాప్యం చేస్తుందన్నారు. పెన్షనర్ల సమస్యలపై జరిగే నిరాహార దీక్షను విజయంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి సోమయ్య, మన్నె యాదగిరి, ఆర్ నర్సయ్య, రాములు, సత్యనారాయణ, కరుణాకర్‌రెడ్డి, సత్తయ్య, అంతయ్య, దేవిడ్రాజు, యల్లయ్య పాల్గొన్నారు.

## నేడే ప్రమాణ స్వీకారం

**ప్రజాపక్షం/మోటకొండూర్** : మోటకొండూరు మండలంలో ఉన్న 20 గ్రామ పంచాయతీలలో ఈనెల 17న జరిగిన సర్పంచ్ వార్డు మెంబర్ ఎన్నికలలో గెలుపొందిన సర్పంచులకు, ఉపసర్పంచులకు, వార్డు మెంబర్లకు నేడు పంచాయతీ కార్యదర్శుల చేతుల మీదుగా ప్రమాణ స్వీకారం చేయనున్నారని, గెలుపొందిన సభ్యులు అందరూ సకాలంలో తమ తమ గ్రామ పంచాయతీలలో హాజరుకావాలని ఎంపీడీవో ఇందిర తెలిపారు.

## సర్పంచ్‌కు ఎమ్మెల్యే సన్మానం



**ప్రజాపక్షం/అర్వపల్లి** : తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ గ్రామ పంచాయితీ ఎన్నికల్లో సర్పంచ్‌గా ఎన్నికైన అర్వపల్లి సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వెల్పుల రమేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బైరబోయిన మహారాజు, పోతరాజు శ్రీనివాస్, ఉపసర్పంచ్ మామిడి శ్రీనివాస్, మూజీ మాజీ చైర్మన్ అల్వాల వెంకటస్వామి, కోమరి మహేష్, సాయిని మనోహర్, సంతోష్, నవీన్, వార్డు సభ్యులు ఉన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/ రామన్నపేట**: జిల్లా పద్మనాయకవెలమ సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆదివారం మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పనకంటి భాస్కర్‌రావు, ప్రధాన కార్యదర్శి పొనుగోటి కృష్ణారావు, పొనుగోటి లోకేష్‌రావు, మాదూరి ప్రభాకర్‌రావు, లింగారావు, రమేష్, కమలాకర్‌రావు, సురభి, వాసుదేవరావు, సురేష్, హరిబాబు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్ జగన్ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/నందికొండ:** వైఎస్సార్‌సీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా నందికొండ మున్సిపాలిటీలో ఆదివారం ఆయన అభిమానులు, ఘనంగా వేడుకలు నిర్వహించారు. ముందుగా సేవా కార్యక్రమాల్లో భాగంగా స్థానిక ఏరియా కమలా నెహ్రూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు ప ళ్ళు, బ్రెడ్‌ను పంపిణీ చేశారు. యాళ్ల విజయ్,పుల్లారావు,బద్రి, చందులాల్,శివ, రమణ, వెంకటేష్,సురేష్, రాయపూడివిజయ్,నాని,శివ నాయ క్, కార్తీక్, వర్షిత్, రాము, భరత్, విష్ణు, రాహుల్ పాల్గొన్నారు.



# కర్ణాటక తరహా చట్టాన్ని తీసుకురావాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్** : కర్ణాటక రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకుని తెలంగాణలోనూ ఉద్వేషపూరిత నేరాలు,ప్రసంగాలను అరికట్టేలా ప్రత్యేక చట్టాన్ని వెంటనే తీసుకురావాలని జమియత్ ఉలేమా తెలంగాణ అధ్యక్షుడు మౌలానా షా సయ్యద్ ఎహ్సానుద్దీన్ ఖాస్మీ డిమాండ్ చేశారు. ఆదివారం నల్లగొండలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో జమియత్ ఉలేమా ప్రాతినిధ్యంపై చేర్చిన హామీని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండా నెరవేర్చాలని ఆయన స్పష్టం చేశారు. శాంతిభద్రతలను కాపాడటంలో,ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో మీడియా పాత్ర కీలకమనిపేర్కొంటూ,బాధ్యతాయుతంగా పనిచేస్తున్న పాత్రికేయులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.భారతదేశం ప్రస్తుతం అసహనం, అసహ్యత పెరిగిన పరిస్థితులను ఎదుర్కొంటోందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రం, కేంద్రం స్థాయిలో ఉన్న కొందరు రాజ్యాంగ పదవుల్లోని వ్యక్తులే రాజ్యాంగ విలువలను ఉల్లంఘిస్తున్నారని ఆరోపించారు.ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.ఏ హఫీజ్ ఖాన్, జిల్లా జనరల్ సెక్రటరీ మౌలానా అక్బర్ ఖాన్ అసాది,జాయింట్ సెక్రటరీ సయ్యద్ ఫుర్ఖాన్,పట్టణ అధ్యక్షుడు మౌలానా అబ్దుల్ రెహమాన్ ఖాన్,మౌలానా జుబేర్ మజాహిరి,మౌలానా ఉబేద్,మౌలానా ఖాజా జియావుద్దీన్,మౌలానా యాసర్, మౌలానా అబ్దుల్ సమీ,ముఫ్తి సోహెబ్, ఆఫీస్ శంషుద్దీన్,హాఫీజ్ అతీక్,ముజ్జు పాల్గొన్నారు.

# రైతులకు నష్టపరిహారం అందించాలి



**ప్రజాపక్షం/ రామన్నపేట**: మండలంలోని కక్కిరేణి గ్రామంలో నారుమడి, వెదజల్లే నారు గుళికల మూలంగా సుమారుగా 300 ఎకరాల సరిపడే నారు ఎండిపోవడంతో రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి ఆదివారం పొలాలను సందర్శించి మాట్లాడారు. యాసంగి పంటలో రైతులకు పురుగు మందులు వ్యవసాయ అధికారుల సూచనల మేరకు ఇవ్వాల్సి ఉంది కాని వ్యవసాయాధికారుల నిర్లక్ష్యం మూలంగా రైతులకు అవగాహన లేకపోవడంతో నష్టపోవాల్సి వస్తుందన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్, వ్యవసాయాధికారులు గ్రామాన్ని సందర్శించి రైతులకు ఎకరానికి రూ.25వేల నష్టపరిహారం అందించాలని, కంపెనీ యజమాని, డీలర్‌పై పీడీయాక్ట్ ప్రకారం కేసు నమోదు చేయాలని లేనిపక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు. ఆయన వెంట సంఘం మండల అధ్యక్షుడు గన్నెబోయిన విజయభాస్కర్, నాయకులు సురేందర్‌రెడ్డి, రైతులు పిట్ట కృష్ణారెడ్డి, ముక్కామల రవి, యాదయ్య, జగన్, వెంకటేశ్వర్లు, మల్లేశం, కమలాకర్, శ్రీను, సైదులు, యాదయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సెమీ క్రిస్మస్ వేడుకలు





**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** బాల ఏసు జన్మదినం పురస్కరించుకొని ఆదివారం విశ్వాస పరిచర్య ప్రార్థన మందిరంలో సెమీ గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాస్టర్, సామాజికవేత్త ధీరావత్ హన్యానాయక్ మాట్లాడుతూ ప్రతి ఏటా క్రిస్మస్ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని అందులో భాగంగానే ఈనెల 28 వరకు అన్ని చర్చిల్లో అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు సిద్ధం చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రమాబాయి, డేవిడ్, సుధారాణి, పాస్టర్లు పాల్గొన్నారు.

ప్రజాపక్షం/నందికొండ:నాగార్జునసాగర్ పట్టణంలో 60 వసంతాలను పూర్తి చేసుకున్న స్థానిక సెయింట్ జోసఫ్ పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అతిథులను విశేషంగా అలరించాయి. నాగార్జునసాగర్ ప్రాజెక్టు సూపరింటెండెంట్ ఇంజనీర్ మల్లిఖార్జున రావు,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సీతారామ్, పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ లలితా,సిస్టర్ మత్తిన,పాఠశాల యాజమాన్యం,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# స్నేహితుడికి అండగా నిలిచి స్నేహబంధం



**ప్రజాపక్షం/మర్రిగూడ** : మండలంలోని అజిలాపురం గ్రామానికి చెందిన మాధగోని వెంకటేష్ నవంబర్ 8న రంగారెడ్డి జిల్లా యాచారం మండలం మాల్ గ్రామంలో తాను నూతనంగా నిర్మిస్తున్న ఇంటివద్ద ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తో మరణించారు.మృతునికి భార్య ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. వెంకటేష్ తో పాటు పదవ తరగతి విద్యను అభ్యసించిన 2001/02 పదవ తరగతి బ్యాచ్ యరగండ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్లాస్‌మెంట్స్ అందరూ కలిసి రూ.74 వేలల ఆర్థిక సహాయాన్ని ఆదివారం అజిలాపురం గ్రామంలో కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా వెంకటేష్ చిత్రపటానికి స్నేహితులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అతనికి ఉన్న స్నేహబంధాన్ని తలచుకుంటూ కన్నీరు మున్నీరుగా విలపించారు.ఈ కార్యక్రమంలో ఉప్పునూతల కృష్ణయ్య,రొక్కం మసూదన్ రెడ్డి,వెంకట్ బాబు,పాండురంగారెడ్డి,సిద్ధపురం జంగయ్య, వల్లముల శ్రీను,నారోజు రామాచారి, రమేష్,శ్రీను,కొండల్,రజాక్ పాల్గొన్నారు.

## చిన్నఅడిశర్లపల్లి గ్రామ అభివృద్ధికి కృషి

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** కొండమల్లేపల్లి మండంలో చిన్నఅడిశర్లపల్లి గ్రామం మొట్టమొదటి ఏకగ్రీవ గ్రామ పంచాయతీ కావడం జరిగింది. గ్రామానికి చెందిన పందుల వెంకటయ్యను గ్రామ సర్వతోముఖాభివృద్ధి కొరకు గ్రామ పెద్దలు, ప్రజలు, ఓటర్లు పందుల వెంకటయ్యను ఏకగ్రీవ సర్పంచ్‌గా ఎన్నుకున్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ ఆశీస్సులతో గ్రామ ఓటర్లు, పెద్దలు, సహచరులు తనను ఏకగ్రీవంగా సర్పంచ్‌గా ఎన్నుకున్నందుకు గ్రామ ప్రజలందరికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధి కొరకు, గ్రామ సమస్యల పరిష్కారం కొరకు ప్రజల మధ్య ఉండి నిరంతరం కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## ఎర్రారం సర్పంచ్‌గా వరసాల

**ప్రజాపక్షం/డిండి;** డిండి మండలం ఎర్రారం గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బొడ్డుపల్లి వరసాల లక్ష్మ య్య ప్రత్యర్థిపై 201 ఓట్ల మెజార్టీతో గెలుపొంది విజయ దుందుబి మోగించారు. సర్పంచ్ వరసాల లక్ష్మ య్య తో పాటు 10 వార్డులు సైతం కాంగ్రెస్ అభ్యర్థులు వార్డు సభ్యులుగా గెలుపొంది జయకేతనం ఎగరవేశారు. ఈసందర్భంగా సర్పంచ్ బొడ్డుపల్లి వరసాల లక్ష్మ య్య మాట్లాడుతూ ఇంతటి ఘన విజయానికి కృషి చేసిన కాంగ్రెస్, సిపిఐ నాయకులకు, వార్డు సభ్యులకు, కార్యకర్తలకు ఓటు వేసి గెలిపించిన ఎర్రారం, కామదేను గౌరారం గ్రామ ఓటర్లకు ధన్యవాదాలు తెలిపారు.

## కిరణ్ కుమార్‌కు ఘన స్వాగతం



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్** : నల్లగొండ పట్టణానికి చెందిన దూదిగామ కిరణ్ కుమార్ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, గౌరవ రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య చేతుల మీదుగా ఎన్‌ఆర్‌ఐ బీసీసెల్ అధ్యక్షుడిగా పదవి చేపట్టి తొలి సారిగా లండన్‌కు వెళ్లిన సందర్భంగా అక్కడి ఎన్‌ఆర్‌ఐలు పెద్ద ఎత్తున లండన్ హీథ్రో అంతర్జాతీయ విమానాశ్రయానికి భారీగా చేరుకొని దూదిగామ కిరణ్ కుమార్‌ను పుష్ప గుచ్చాలు,శాలువాలతో ఘనంగా స్వాగతం పలకడం జరిగింది.ఈ సందర్భంగా దూదిగామ కిరణ్ కుమార్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లు సాధించే వరకు, బీసీలు విద్యా, ఉద్యోగ, వ్యాపార పరంగా,సామాజికంగా,రాజకీయంగా,ఆర్థికంగా ఎదిగేందుకు ఎన్‌ఆర్‌ఐల పాత్ర అవసరమని,ఇపుడు జరుగుతున్న బీసీ ఉద్యమం న్యాయమైనదని ఎన్‌ఆర్‌ఐలు అందరూ బీసీ ఉద్యమానికి మద్దతుగా నిలబడాలి అని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎన్‌ఆర్‌ఐలు వేణు కలకోట,నాగరాజు తౌటం,దూదిగామ ఉపేందర్,తమ్మినేని యువ సాయి చరణ్, సయ్యద్ అమీర్ భాషా,శివ ఆకవరం,పాశం అభినవ్,విజయ్ తాళ్ళపల్లి,చింతల సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు తైక్వాండో విద్య నేర్పించాలి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ఎంతో మంది క్రీడాకారులు అంతర్జాతీయ, జాతీ య తైక్వాండో క్రీడలో పథకాలు సాధించారని జిల్లా తైక్వాండో అధ్యక్షులు గోలి అమరేందర్ రెడ్డి తెలిపారు.ఆదివారం పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొదటి ఇంటర్ క్లబ్ తైక్వాండో చాంపియన్‌షిప్ పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై డివైఎస్ఓ అక్బర్ అలితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో అనంతరం ఎంతో మంది అంతర్జాతీయ,జాతీయ క్రీడాకారులు తైక్వాండో క్రీడలో పథకాలు సాధించారని,తైక్వాండో క్రీడ వలన విద్యార్థులకు విద్య ఉద్యోగం అవకాశాలలో స్పోర్ట్స్ కోట లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా తైక్వాండో సెక్రటరీ చెన్న బత్తుల యాకస్వామి,వైస్ ప్రెసిడెంట్ వరికుప్పల సురేష్,ట్రెజరర్ డి.శంకర్,నాగిరెడ్డి,నాగేందర్ రెడ్డి, వి.నరేష్ డి సిరి,పి.భరత్ చంద్ర పాల్గొన్నారు.



## ఎయిమ్స్‌లో ప్రతిభ కనబర్చిన పేటవాసి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్** : జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ కుమార్తె డాక్టర్ నీతుశ్రీ ఎయిమ్స్ డిఎం న్యూరాలజీ విభాగంలో ఆల్ ఇండియా 34వ ర్యాంక్ సాధించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ మాట్లాడుతూ సేవ చేయాలి, నాణ్యమైన, తక్కువ ఖర్చుతో పేదలకు వైద్యం అందించాలనేది తన ధ్యేయమని దానిలో భాగంగానే నీతుశ్రీ కష్టపడి చదివి ర్యాంక్ సాధించిందన్నారు. కష్టపడితే సాధించ లేనిదంటూ ఏదీలేదని చూపించిందని చెప్పారు. తన కూతురు ఆల్‌ఇండియా 34వ ర్యాంకు సాధించడం గర్వంగా ఉందన్నారు. డాక్టర్ నీతుశ్రీ మాట్లాడుతూ లక్ష్యం నిర్దేశించుకుని దాని సాధన కోసం ఒక ప్రణాళిక ప్రకారం చదివితే ఏదైనా సాధించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ ప్రముఖులు ఆమెను అభినందించారు.

## నేడు పేటకు దేవనాథ జీయర్ స్వామి రాక

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్** : పవిత్రమైన ధనుర్మాస వ్రత మహోత్సవములు జరుగుతున్న శుభవేళ శ్రీశ్రీశ్రీ దేవనాథ జీయర్ స్వామి సోమవారం (నేడు) సూర్యాపేట పట్టణానికి విచ్చేయుచున్నట్లు శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు, శ్రీవేణుగోపాల స్వామి ఆలయ ప్రధాన అర్చకులు మురళీధరాచార్యులు ఆదివారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఉదయం ఎనిమిది గంటలకు శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయంలో తీర్థగోష్టి, శ్రీవేణుగోపాల స్వామి దేవాలయంలో ప్రవచన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి అనుగ్రహ మంగళాశాసనాలు పొందాలని కోరారు

## నూతన బోర్ ప్రారంభం



**ప్రజాపక్షం/మర్రిగూడ** : యరంగడ్లపల్లి గ్రామంలో ప్రజలకు నీటి అవసరాలకు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్న విషయం మార్నింగ్ వాక్ లో తెలుసుకున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గత నెలలో ఇచ్చిన హామీ మేరకు గ్రామ పజలకు నూతనంగా బోర్,గ్రామపంచాయతీకి ప్రత్యేకంగా 80కెవి త్రీ ఫేస్ ట్రాన్స్ఫార్మర్,గ్రామపంచాయతీ బోర్లకు,ప్రత్యేకంగా మంజూరు చేశారు. మర్రిగూడ మండల కాంగ్రెస్ అధ్యక్షులు రామదాసు శ్రీనివాసు, యరంగడ్లపల్లి కాంగ్రెస్ పార్టీ కొటెస్టెడ్ సర్పంచ్ నర్సింహ రెడ్డిలతో కలిసినూ తన బోర్‌ను ట్రాన్స్ఫార్మర్‌ను ప్రారంభించారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**ప్రజాపక్షం/ఆత్మకూర్(యం)** : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1984/1985 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో యాస ఇంద్రారెడ్డి, మల్లం నరసయ్య, దంతూరి మల్లికార్జున, ఏనుగు వెంకటనారాయణ రెడ్డి, బొబ్బల పద్మారెడ్డి, గట్టు శ్రీను, లోడి శ్రీను, గౌరీ శ్రీనివాస్ పాల్గొన్నారు.



## జాతీయ కథల పోటీలో శ్రీవర్ధన్ ప్రతిభ



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్** : హైదరాబాదుకు చెందిన బాల చెలిమి సంస్థ నిర్వహించిన జాతీయ స్థాయి బాలల కథల పోటీలో నల్లగొండకు చెందిన సాగర్ల శ్రీవర్ధన్ ఉత్తమ కథా పురస్కారం అందుకున్నాడు.ఈ కథల పోటీకి ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాలలోని తెలుగు పిల్లలతో సహా 750 కథలు పోటీకి రాగా అందులో 16 కథలను ఉత్తమ కథలుగా ఎంపిక చేసి ఆదివారం హైదరాబాదులో ఘనంగా సన్మానించారు. నల్లగొండ ఏకలవ్య ఫౌండేషన్ స్కూల్లో ఏడవ తరగతి చదువుతున్న వర్ధన్ రాష్ట్ర గ్రంథాలయాల చైర్మన్ రియాజ్,బాల చెలిమి అధ్యక్షులు వేద కుమార్,బ్రెడ్ సొసైటీ చైర్మన్ డాక్టర్ రావి శారద,ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫసర్ ఎస్. రఘు తదితరుల చేతుల మీదుగా ఈ అవార్డు స్వీకరించారు. శ్రీవర్ధన్‌ను సృజన సాహితీ అధ్యక్షులు పెరుమాళ్ళ ఆనంద్,డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య,ప్రముఖ బాలసాహితీవేత్త గరిపెల్లి అశోక్, శ్రీవర్ధన్ తల్లిదండ్రులు డాక్టర్ సాగర్ల సత్తయ్య,ధనలక్ష్మి తదితరులు అభినందించారు.

## ప్రమాదకరంగా మారిన వాల్యుడేషన్ యాక్ట్



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** దేశంలో పెన్షన్ పొందుతున్న పదవి విరమణ చేసిన ఉద్యోగులపై కేంద్ర ప్రభుత్వం వారి పెన్షన్ రాకుండా కుట్ర చేస్తుందని దీన్ని సంఘటిత శక్తితో ఎదుర్కోవాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు అభిప్రాయపడ్డారు. ఆదివారం స్థానిక ఎస్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో నల్లగొండ జిల్లా టాప్రా మహాసభలు జరగగా టాప్రా రాష్ట్ర అధ్యక్షుడు నారాయణరెడ్డి మాట్లాడుతూ ధరలకు అనుగుణంగా ఇవ్వాల్సిన డీఏను ఇవ్వకపోవడం విచారకరమన్నారు. పెన్షన్ అనేది హక్కు తప్ప దయాదాక్షిణ్యాలతో ఇచ్చేది కాదన్నారు. సంఘం జాతీయ నాయకులు జనార్ధన్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ పెన్షనర్లకు హాని కలిగించే కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందని తెలిపారు. పదవి విరమణ చేసిన ఉద్యోగికి తప్పనిసరిగా పెన్షన్ అందించడం రాజ్యాంగం ఇచ్చిన హక్కు అని అన్నారు. దేశంలోని పెట్టుబడిదారులు, కార్పోరేషన్ శక్తుల చేతిలో నడుస్తున్న కేంద్ర ప్రభుత్వం వారి సలహా మేరకే పెన్షన్ పైన దాడి చేస్తుందన్నారు. 40 సంవత్సరాలు ఉద్యోగం చేసిన ఉద్యోగస్తులకు పెన్షన్ బెనిఫిట్స్ ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. అనంతరం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా నూకల జగదీశ్చంద్ర, కార్యదర్శిగా శ్యాంసుందర్, కోశాధికారిగా కొక్కడాల గోవర్ధన్‌లు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కృష్ణమూర్తి, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు నూకల జగదీశ్చంద్ర, కార్యదర్శి శ్యాంసుందర్, కృష్ణారెడ్డి, అబ్దుల్‌ఖాదర్, పులి కృష్ణమూర్తి, కుక్కల గోవర్ధన్, కడారి ప్రేమ్‌చంద్, ప్రకాశ్‌రావు, రామావతారం, రమేష్, మాధవరెడ్డి పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణాలను కాపాడే సంజీవని




**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : రక్తదానం మరొకరి ప్రాణాలు కాపాడటానికి సంజీవని లాంటిదని, రక్తదానం చేయడానికి యువత ముందుకు రావాలని విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వర రావు పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం దేశ్ముఖి గ్రామంలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఆదివారం ఎన్ఎస్ఎస్&ఎస్ఏసీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఎన్టీఆర్ ఛారిటబుల్ ట్రస్ట్, ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంక్ల సహకారంతో నిర్వహించిన ఈ శిభిరానికి విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించింది. సుమారు 120 మందికి పైగా విద్యార్థులు, అధ్యాపకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. అనంతరం రక్తదానం చేసిన వారికి ప్రశంసా పత్రాలతో పాటు జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ వైవీ దాసేశ్వర రావు మాట్లాడుతూ ప్రమాదాలు, అత్యవసర పరిస్థితుల్లో రక్తం కావాల్సిన వారికి ప్రతి ఒక్కరూ ముందుకొచ్చి రక్తదానం చేయాలన్నారు. రక్తదానం ప్రాణదానముతో సమానమని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, డైరెక్టర్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు మరియు ఎన్టీఆర్ ఛారిటబుల్ ట్రస్ట్, ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంక్ల సిబ్బంది పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి పంబ ఆరట్టు ఉత్సవం...



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** భువనగిరిలో శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం శబరినగర్‌లో ఆలయ చైర్మన్ అయిత రాములు ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ వెంకటేశ్వర శర్మ కర కమలములచే తనయుడు చందు స్వామి పర్యవేక్షణలో పంబ ఆరట్టు ఉత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం గణపతి హోమం నవాభిషేకాలు ఆవు పాలు, ఆవు నెయ్యి, తేనె, పెరుగు, కుంకుమ, పసుపు, విభూది, గంధంతో మూలవిరాట్ అయ్యప్ప స్వామికి అభిషేకాలు చేశారు. ఆలయం నుండి ఉత్సవమూర్తి అయ్యప్ప స్వామిని మేళ తాళాలతో భాజా భజంత్రీలతో ఊరేగింపుగా బయలుదేరి సూర్యవంశం స్పిన్నింగ్ మిల్ పెద్ద చెరువులో అయ్యప్ప స్వామికి అఖండ నీయాభిషేకం పంచామృతుల అభిషేకం దాతలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు, కార్యదర్శి దిండి సత్యం, ట్రెజరర్ శ్యామ్ ఘటాని, ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాస్, చింతా రవి, మంచుకొండ వినోద్, రావుల శ్రీధర్, మాజీ చైర్మన్ మంచాల ప్రభాకర్, బెలిదే వెంకటేష్, చందా మహేందర్, చీకటిమల్ల రాములు, అల్లే నరేష్, సుధాకర్ స్వామి, బెలిదే గణేష్, పోకల సోమన్న ఈ కార్యక్రమంలో పాల్గొని దిగ్విజయం చేశారు.




## 23న నూతన సర్పంచ్‌లకు సన్మానం

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్** : నల్లగొండలో నిర్వహించే నూతన బిఆర్ఎస్ గ్రామపంచాయతీ సర్పంచులు,ఉపసర్పంచ్‌లు,వార్డు సభ్యులకు నిర్వహించే సన్మాన కార్యక్రమానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వస్తున్నారని నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డితెలిపారు. ఆదివారం కంచర్ల క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన బిఆర్ఎస్ పట్టణ కమిటీ అత్యవసర సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ నూతన గ్రామపంచాయతీ సర్పంచులు,ఉపసర్పంచ్‌లు,వార్డు సభ్యులకు జరిగే సన్మాన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సన్మానం అనంతరం కేటీఆర్ సభ ఉంటుందని ఈ సభ విజయవంతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.పట్టణ పార్టీ అధ్యక్షుడు భువనగిరి దేవేందర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, కొండూ రు సత్యనారాయణ,మారగోని గణేష్, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

## జగన్ మోహన్ రెడ్డి జన్మదినం



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్** : ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డీ 54వ జన్మదిన సందర్భంగా అయన అభిమాని బాసాని క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం రాయగిరిలో సహృదయ వృద్ధా ఆశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉదేశించి బసాని క్రాంతి కుమార్ మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి అనేక సేవా క్రమాలు చేశారని కొనియాడారు. నేటి యావత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని క్రాంతి కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో మహేందర్, నగేష్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన ఉపసర్పంచ్



**ప్రజాపక్షం/తుర్కపల్లి** : మండలంలోని వేల్పుపల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కూరెళ్ళ రాజాలు గౌడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను వారి నివాసంలో నూతన గ్రామ ఉపసర్పంచ్ ఏనుగు సిద్ధులు వార్డు సభ్యులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. వీరిలో వార్డు సభ్యులు జేరిపోతుల మమత అమరేందర్, దానబోయిన అచ్చయ్య, పల్లెపు నవీన్, జేరిపోతుల యాదగిరి, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు గుండా ఆంజనేయులు, మాజీ వార్డు సభ్యులు జేరిపోతుల నరేందర్, నాయకులు, యువకులు తదితరులు ఉన్నారు.

## ఎంపిని సన్మానించిన సంజీవరెడ్డి



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : 2025 సం.నికి గాను భువనగిరి పార్లమెంటరీ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఉత్తమ పార్లమెంట్ సభ్యునిగా ఎన్నికైనందున ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేకల సంజీవరెడ్డి కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనతో పలు సమస్యలను వివరించారు. పోచంపల్లి మండలంఇంద్రియాల రెవెన్యూ గౌస్‌కొండ రోడ్ నుండి రామలింగంపల్లి రోడ్ వరకు హైకోర్టు ఆర్డర్ ప్రకారం నక్షా దారి ఏర్పాటు చేయాలని కోరారు.

# నేడు మాక్ డ్రిల్

**-ప్రయోగాత్మకంగా పకడ్బందీగా నిర్వహించాలి**
**-మాక్‌డ్రిల్ నిర్వహణపై అదనపు కలెక్టర్ సమీక్ష**





**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు వాటిని సమర్థవంతంగా ఎలా ఎదుర్కోవాలి అనే అంశాలపై నేడు జిల్లా కేంద్రంలో ప్రయోగాత్మక రీతిలో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న మాక్ ఎక్సర్సైజ్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తెలిపారు. వరదలు, పరిశ్రమల ప్రమాదాల మాక్ డ్రిల్ నిర్వహణపై ఆదివారం అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విపత్తుల సంభవించిన సమయంలో ప్రాణనష్టం, ఆస్తి నష్టాన్ని నివారించేందుకు చేపట్టాల్సిన తక్షణ చర్యలపై సన్నద్ధతను పెంచేందుకు వీలుగా జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ ఆదేశానుసారం మాక్ ఎక్సర్సైజ్ నిర్వహిస్తున్నామన్నారు. ఖమ్మం జిల్లాలోని రెండు ప్రదేశాల్లో మాక్ డ్రిల్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఖమ్మం బొక్కలగడ్డ ప్రాంత ప్రజలను రామ్‌లీల ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలించడం, ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో గ్రౌండ్ ఫ్లోర్ పేషంట్లను టాప్ ఫ్లోర్‌కు తరలించడం మాక్ ఎక్సర్సైజ్ గా చేపట్టనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. మాక్ ఎక్సర్సైజ్ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో లై స్ట్రీమింగ్ చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. మాక్‌డ్రిల్‌లో భాగంగా వరదల కారణంగా బొక్కలగడ్డ మునిగిపోతుందని ఉదయం తొమ్మిది గంటలకు సమాచారం జిల్లా కంట్రోల్ రూముకు అందుతుందని ఆ సమాచారం రాగానే ఏ శాఖలను అలర్ట్ చేయాలి, క్షేత్రస్థాయిలో ఫీల్డ్ లెవల్ సహాయం వెంటనే ఎలా అందించాలి, ప్రజలను ఎలా త్వరగా ఖాళీ చేయించాలని వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించిన అదనపు కలెక్టర్ పలు సూచనలు చేశారు. మాక్ ఎక్సర్సైజ్‌లో భాగంగా విపత్తులు సంభవించినప్పుడు అందుబాటులో ఉన్న వివిధ మాధ్యమాల ద్వారా ప్రజలను అప్రమత్తం చేయడం, లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు, పునరావాస కేంద్రాల ఏర్పాటు, లో లెవల్ వంతెనలు, కాజ్‌వేల గుండా రాకపోకలు నిషేధం, అంబులెన్స్, లైఫ్ బోట్‌లు, లైఫ్ జాకెట్లు అందుబాటులో ఉండటం, రెస్క్యూ టీమ్, మెడికల్ టీమ్ ఏర్పాటు చేయాలన్నారు. మాక్ ఎక్సర్సైజ్‌లో భాగంగా 40 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, కొంత మందిని ఎత్తయిన బిల్డింగ్‌లకు తరలింపు, మరి కొంత మందిని పునరావాస కేంద్రానికి తరలించి ఆహారం, త్రాగునీరు, అవసరమైన వసతులు ఏర్పాటు చేయాలన్నారు. మాక్ ఎక్సెర్సైజ్‌ను పూర్తి స్థాయిలో విజయవంతం చేయాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి ఎ. శ్రీనివాస్, ఆర్అండ్‌బి ఎస్ఈ యాకోబ్, జిల్లా అగ్నిమాపక అధికారి అజయ్‌కుమార్, డిఎంఅండ్‌హెచ్‌వో డి. రామారావు, జిల్లా నీటిపారుదల అధికారి వెంకట్రామ్, వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# శత వసంతాల సభను జయప్రదం చేయండి

**ఏఐవైఎఫ్ నూతన కమిటీ ఎన్నిక**
**-సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మంలో జరగనున్న భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శత వసంతాల ముగింపు సభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పగడాల మల్లేష్ పిలుపునిచ్చారు. ఆదివారం ఖమ్మం నగరంలోని కొత్తగూడెం సిపిఐ కార్యాలయంలో అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) సమావేశం దుగ్యాల రాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పడగాల మల్లేష్ మాట్లాడుతూ సిపిఐ బలోపేతం కోసం ఏఐవైఎఫ్ కృషి చేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం యువత పోరాటాలు సాగించాలన్నారు. పాలకులు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. యువత చెడు మార్గం వైపు పయనించకుండా ప్రజా సమస్యల పరిష్కారం వైపు పయనించాలన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి 100 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఖమ్మంలో జనవరి 18న జరిగే ముగింపు సభకు యువత, ప్రజలు భారీగా తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. అనంతరం ఏఐవైఎఫ్ కొత్తగూడెం శాఖ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా తుపాకుల శ్రీకాంత్, కార్యదర్శిగా లింగం సురేష్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా భూమా ఉపేందర్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కర్రి రాకేష్, ఉపాధ్యక్షులుగా నలుగురిని , సహాయ కార్యదర్శులుగా నలుగురు మొత్తం 25 మందితో కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వాకదాని రాజు, యూత్ నాయకులు తోట నాగరాజు, పగడాల చంద్రశేఖర్, తుపాకుల నవీన్, నిడిగొండ మహేష్, దంతాల నాగరాజు, సైదులు, గొడుగు మధు, ముద్రబోయిన రాంబాబు, ఎస్‌కె మైబు, భూమా మహేష్, గండికోట రవీందర్, నాగటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అధిక దిగుబడినిస్తున్న 1262 వరి రకం



**ప్రజాపక్షం/ ఖమ్మం :** వరి సాగు అంత లాభదాయకం కాదన్న భావన రైతాంగంలో ఉంది. అంత నష్టం కూడా రాదని కాకపోతే ఈ మధ్య తెగుళ్లు, ప్రకృతి వైపరీత్యాలు, అననుకూల వాతావరణ పరిస్థితులు దిగుబడిపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ముఖ్యంగా దోమ, తెల్లాకు, రేళ్లకొట్టుడుతో తీవ్రంగా రైతులు నష్టపోతున్నారు. అయితే వీటిని అధిగమించి మంచి అధిక దిగుబడిని ఇస్తున్న రకం ఎంటియు 1262 రకం. మారిటేరు వ్యవసాయ వరి పరిశోధన కేంద్రం నుంచి తయారైన ఈ రకం పంట కాలమితి మిగిలిన రకాల కంటే 20 నుంచి 25 రోజులు ఆలస్యమవుతుంది. కానీ ఎంటియు 1262 రకం వరికి దోమపోటు వచ్చే అవకాశం లేదని సాగు చేసిన రైతులు అంటున్నారు. ముఖ్యంగా అకాల వర్షాలు వరి రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయి. గాలికి పైరు పడిపోవడం, గింజ రాలి పోవడం జరుగుతుంది. ఎంటియు 1262 రకం వరికి పోటు ఆకు మందంగా, ఎత్తుగా ఉండడంతో కిందపడే అవకాశం లేదని, గింజ రాలే అవకాశం లేదని రైతులు తెలిపారు. అధిక దిగుబడి ఇవ్వడంతో పాటు రోగాలను తట్టుకునే ఎంటియు 1262 వరి రకాన్ని సాగు చేయవచ్చునని ఈ ఏడాది సాగు చేసిన రైతులు తెలిపారు.

### రోగాలను తట్టుకుంటుంది...



ఎంటియు 1262 వరి రకం రోగాలను తట్టుకుని అధిక దిగుబడిని ఇస్తుందని మధిర మండలం మల్లవరం గ్రామానికి చెందిన రైతు కొంగర మురళికృష్ణ తెలిపారు. ఆయన రెండేళ్లుగా మూడు ఎకరాలలో ఎంటియు 1262 వరి రకాన్ని సాగు చేస్తున్నాడు. దుబ్బు ఎక్కువగా చేస్తుందని 30 నుంచి 40 పిలకలు రావడంతో పాటు మొక్క ధృడంగా ఉంటుందని మురళికృష్ణ తెలిపారు. తుఫాన్లు, ఈదురు గాలులకు పడిపోదని కాకపోతే పంట కాస్త ఆలస్యంగా వస్తుందని ఎంటియు 1262 రకాన్ని రైతులు సాగు చేసి అధిక దిగుబడులు పొందవచ్చునని మురళికృష్ణ తెలిపారు.

## స్వాతంత్ర్య సమరయోధురాలు చావా సుగుణమ్మ మృతి



**ప్రజాపక్షం/ఖమ్మం :** స్వాతంత్ర్య సమరయోధురాలు, కమ్యూనిస్టు పార్టీ ప్రముఖ నాయకుడు చావా వెంకటేశ్వరరావు సతీమణి చావా సుగుణమ్మ (90) ఆదివారం ఖమ్మం నెహ్రూనగర్‌లోని వారి స్వగృహంలో మృతిచెందారు. ఆమె గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆమె కుమారుడు వేణు తిరుమలాయపాలెం సహకార సంఘం అధ్యక్షునిగా పనిచేస్తున్నారు. ఆమె మృతివార్త తెలిసిన వెంటనే సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి తదితరులు మృతదేహంపై అరుణపతాకాన్ని ఉంచి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో సిపిఎం నాయకురాలు బుగ్గవీటి సరళ, సిపిఐ నాయకులు చావా వెంకట్రావు తదితరులు ఉన్నారు. ఆమె అంత్యక్రియలు సోమవారం తిరుమలాయపాలెం మండలం కొక్కిరేణిలో ఉదయం 11 గంటలకు జరుగుతాయని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం వితరణ



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** ఇటీవల మృతి చెందిన చిమ్మపుడి గ్రామానికి చెందిన వాడపల్లి సుందరమ్మ కుటుంబాన్ని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వర్లు పరామర్శించి 50 కేజీల బియ్యాన్ని ఆదివారం వితరణగా అందించారు. గత ఎనిమిది సంవత్సరాలుగా కుల, మత రాజకీయాలకు అతీతంగా సేవ చేస్తున్న గుత్తా వెంకటేశ్వర్లు గ్రామంలో నిరుపేద కుటుంబాల్లో ఎవరైనా మరణిస్తే 50 కేజీల బియ్యాన్ని అందిస్తున్నారు. సుందరమ్మ కుటుంబాన్ని గుత్తా వెంకటేశ్వర్లు తో పాటు వార్డు సభ్యురాలైన గుత్తా చంద్రకళ దంపతులు పరామర్శించి బియ్యాన్ని వితరణగా అందించారు. ఈ సందర్భంగా గుత్తా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామంలో తన వంతు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గుండ్ల ముత్తయ్య, దేశగాని నర్సయ్య, దంతాల వెంకటేష్, మాజీ వార్డు సభ్యులు కాళంగి వీరబాబు, మద్దుల నాగేశ్వరరావు, స్థానికులు సూరంశెట్టి ఉపేందర్, పోతురాజు సంగయ్య తదితరులు ఉన్నారు.

## ఖమ్మంకు మణిహారంగా శిల్పారామం

**-5.04 ఎకరాల భూమి కేటాయింపు**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరానికి మరో మణిహారంగా శిల్పారామం నిలవనుంది. రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో ఖమ్మం నగర అభివృద్ధికి మరో కీలక అడుగు పడింది. సాంస్కృతిక, వారసత్వాన్ని పరిరక్షిస్తూ సాంప్రదాయ కళలకు ప్రోత్సహం కల్పించేందుకు శిల్పారామం నిర్మాణం చేపట్టాలని తలంచి ఇందు కోసం ప్రభుత్వం 5.4 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించింది. శిల్పారామం నిర్మాణం ద్వారా స్థానిక కళాకారులు, శిల్పులు, హస్తకళాకారులకు ఒక శాశ్వత వేదిక లభించనుంది. గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రజలకు సంస్కృతి, సాంప్రదాయ కళలు, జానపద కళారూపాలు దగ్గరయ్యేలా ఇది రూపుదిద్దుకోనుంది. పర్యాటకంగా అభివృద్ధి చేయడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కూడా పెరగనున్నాయి. శిల్పారామం ప్రాంగణానికి ఆకర్షణీయంగా శిల్పకళ విలువలను ప్రతిభింభించేలా ముఖ ద్వారం నమూనా చిత్రం (ఎంట్రన్స్ గేట్ డిజైన్) సిద్ధం చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. భూమి కేటాయింపు ప్రక్రియను కూడా వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ నిర్మాణం పూర్తయితే రాష్ట్ర స్థాయిలోనే కాకుండా జాతీయ స్థాయిలో కూడా ఒక సాంస్కృతిక కేంద్రంగా గుర్తింపు పొందనుంది. శిల్పారామం ఏర్పాట్లు పట్ల నగర ప్రజలు, కళాకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## విజయవంతమైన మెగా లోక్ అదాలత్




**ప్రజాపక్షం/ మధిర :** మధిర కోర్టులో ఆదివారం జరిగిన మెగా లోక్ అదాలత్ విజయవంతమైంది. ఈ మెగా లోక్ అదాలత్‌లో 1587 కేసులు పరిష్కారమయ్యాయని, రూ.5,25,000 జరిమానా విధించినట్లు న్యాయమూర్తి దీప్తి వేముల తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోక్ అదాలత్‌లు న్యాయవ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ప్రజలు కోర్టుల చుట్టూ తిరగకుండా తక్కువ ఖర్చుతో, తక్కువ సమయంలో పరస్పర అంగీకారంతో వివాదాలను పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్‌ల ఎంతో ఉపకరిస్తాయని మెగా లోక్ అదాలత్ ద్వారా పాత కేసులు స్నేహపూర్వకంగా పరిష్కారమవడంతో కోర్టులపై భారం తగ్గడమే కాకుండా ప్రజల్లో న్యాయ వ్యవస్థపై నమ్మకం మరింత పెరుగుతోందని అని తెలిపారు. ఈ మెగా లోక్ అదాలత్ 1587 కేసులు పరిష్కరించబడి వాటి ద్వారా రూ.5,25,000 జరిమానా విధించటం జరిగిందని న్యాయమూర్తి వెల్లడించారు. అదేవిధంగా దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సివిల్ కేసులు న్యాయమూర్తి సమయ స్ఫూర్తితో పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీస్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

